01ATP08F_01ATP08F.qxd 08-09-2024 PM 11:33 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 09 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

వరదల్లో బురద రాజకీయాలు చేస్తున్న జగన్

- జగన్‌పై ఎమ్మెల్యే కాలవ ఫైర్...- సీఎం సహాయ నిధికి విరాళాలు అందించండి... ఎమ్మెల్యే

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:

రాష్ట్ర రాజధాని అమరావతికి ఆనుకొని ఉన్న విజయవాడలో విపత్కర వరద ముంచెత్తడం చాలా భాకరమని, వరదలు పోటెత్తడంతో వరద బాధితులకు అంగా నిలవాల్సింది పోయి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బురద రాజకీయాలను చేస్తున్నాడని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని తన స్వగృహంలో విలేఖర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పుడమేను పొంగి పొర్లి ప్రవహించిన కారణంగా ఊహించని సంఘటన ఎదురైందని, పుడమేరు నీరు వేలాది కూసెక్కులు విజయవాడ నగరంలో ఒక్కసారిగా రావడంతో చాలా ప్రాంతాలు ముంపుకు గురైయ్యాయన్నారు. పికల్లోతు నీటిలో కింతమంది తెగించి బయటపడ్డారని, చాలా మంది వారి వారి ఇళ్లల్లో నీళ్ల మధ్యనే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని చాలా ఇబ్బందులకు గురైయ్యారన్నారు. ఇంతరటి విపత్తు సంభవించిన సమయంలో సహజంగా మానవత్వంతో స్పందించడం సహజమన్నారు. కానీ ఈ రాష్ట్రంలో తనను ఓడించిన ప్రజలపై కక్షసాధించడానికి దీనిని అవకాశం తీసుకోన్న నీచ చరిత్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ఓ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అయిన జగన్ మొదటి పర్యట నుండి ఆపదలో ఉన్న బాధితులకు అండగా నిలబలేదని, వారికి ఒక్క రూపాయి సహాయం కూడా చేయలేదని, ప్రభుత్వం చేసే సహయానికి సహకరించలేదని, మరీ ఈ విత్తను రాజకీయంగా వాడుకోవాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ఆయన చేసిన ప్రకటను చూస్తే ప్రజలపై జగన్‌మోహన్‌రెడ్డికి ఎంత కసి ఉందో, ఎంత కక్షపూరిత దోరణితో వ్యవహరిస్తున్నాడో అర్థమౌతోందన్నారు. పుడమేరు విపత్తు ఎలా సంబవించింది, ఎందుకు సంబంవించిందని ఆరా తీయగా పుడమేరు ఆదునీకరణ కోసం, 37వేల క్యూసెక్కుల నీరు వచ్చినా దానిని నేరుగా కృష్ణా నదిలోకి కలపడానికి 2017-18లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దాదాపు రూ.220కోట్లు మంజూరు చేశాడని గుర్తు చేశారు. అప్పటికే కొన్ని పనులు కూడా జరిగాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక వాటిని పూర్తిగా నిలుపుదల చేశారని నేను చెప్పడం కాదని, మొన్న టిదాక వైసిపి శాసనసభ్యుడిగా ఉండి, ఇప్పుడు తెలుగుదేశం శాసనసభ్యుడిగా ఉన్న వసంత కృష్ణప్రసాద్ వాస్తవాలను బహిర్గతం చేసిన సందర్భాన్ని తెలియ జేశారన్నారు. గత పాలకుల పాపాలే ఈ రోజు విజయవాడ ప్రజలకు శాపాలుగా పరితపించాయని, ఇంత పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, ఇప్పటికే ప్రాథమికకంగా ప్రభుత్వం వేసిన నష్టం అంచనా దాదాపు రూ.6,880కోట్లును ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం నుండి పంపిచడం జరిగిదన్నారు. ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగినప్పుడు రాజకీయాల్లో ఉన్న వ్యక్తులు ప్రజలకు బాసటగా నిలబడుతారని, ప్రజలకు అండగా ఉంటారని, ధైర్యం చెప్తారు కానీ అడుగడుగునా విషం చిమ్ముతూ తనకు ఉన్న పత్రిక ద్వారా, చానల్ ద్వారా ప్రభుత్వంపైన చంద్రబాబునాయుడిపై విషం కక్కుతూ దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇది చాలా బాధ్యతారాహిత్యమైందని, క్షమించరాని రాజకీయమన్నారు. ఈ విలేఖర్ల సమావేశంలో పట్టణాద్యక్షుడు పసుపులేటి నాగరాజు, సిమెంట్ శీన, కొండాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి విరాళాలు అందించండి...

రాయదుర్గం నియోజకవర్గం నుండి స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలనుకునే వారు చెక్కుల రూపం, డిమాండ్‌డ్రాఫ్ట్ రూపంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేరుతో సహాయం చేయాల్సిందిగా స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. నా వంతు కర్తవ్యంగా, వ్యక్తిగతంగా, ధర్మర్గంగా రూ.లక్ష ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గంలో ఉండే వాపారులు, ప్రజలు ఎవరైనా స్వచ్ఛందంగా ఇవ్వాలనుకుంటే రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందించాలని వారు ఆ డిడిలను, చెక్కులను ముఖ్యమంత్రి కార్యాలయానికి చేర్చి వరద బాధితులకు మనం కూడా మనవంతు సహాయంగా నిలబడుదామని, ఇప్పటికే చాలా మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవడానికి ఆర్థికంగా, వస్తూరూపంలో సహాయపడుతున్నారన్నారు. రాయదుర్గంలో ఇతరులకు సహాయం చేయగల స్థోమత ఉన్న వ్యాపారులకు, వ్యక్తులకు, సంస్థల వారు ఇలాంటి కష్ట సమయంలో మనం కూడా ప్రభుత్వంకు తోడుగా ఉందామని, చంద్రబాబునాయుడు కష్టపడే బాగస్వామ్యంలో మనవంతు సహాయంగా నిలుద్దామన్నారు. గడిచిన ఏడు రోజులుగా నిద్రాహారాలు మానీ, నిరంతరం వరద సహాయక చర్యలను పర్యావేక్షిస్తున్నారని, ఇంటిని వదిలి కలెక్టరేట్‌లో మూడు,నాలుగు గంటలు మాత్రమే నిద్రపోతూ రేయిబవల్లు సమీక్షలు చేస్తూ క్షేత్రస్థాయాలో పర్యటనలు చేస్తూ ప్రజల్లో భయాన్ని పోగొడుతూ భరోసాని నింపుతూ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని చెబుతూ సహాయం చేస్తున్నారన్నారు. ఎవరికైనా తక్షణ సహాయం అందకపోతే వెంటనే దానిని సరిచేస్తూ రోజుకు 22గంటల పాటు వరద సహాయంగా కార్యక్రమాలను పర్యావేక్షిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ప్రజలందరూ బాసటగా నిలవాలని, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు అందరూ స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించి ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతలో వాడ వాడలా గణేష్ విగ్రహాలు

- అనంత ఉత్సవాలలో మునిగిన భక్తులు - ఉత్సవాల్లో పలువురు నేతల హాజరు

వివిధ రూపాలలో కొలువైన గణనాథులు, భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుంటున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

అనంతపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

వినాయక చవితిని పురస్కరించుకుని అనంతపురం నగరంలో వాడవాడలా గనేష్ విగ్రహ ప్రతిమలు కొలువు తీరాయి. ఆయా ప్రాంతాల్లోని భక్తులు భక్తి శ్రద్ధలతో గణేష్ విగ్రహ ప్రతిమల దగ్గర పూజలు చేస్తున్నారు. కొందరైతే ప్రసాదం, అల్పాహారం కూడా పంపిణీ చేస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో బొజ్జ గణపయ్యను కొలుస్తూ డిజె సౌంట్స్‌తోపాటలు కూడా వినిపిస్తున్నారు. నగరంలోని ప్రధాన వీధిలో పోటాపోటీగా గణేష్ విగ్రహ ప్రతిమలను ఏర్పాటు చేయడం విశేషం. జుపధానంగా సప్తగిరి సర్కిల్‌లో అనంతపురం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ ప్రతిమను చూసేందుకు భక్తులు క్యూ కట్టారు. అక్కడ ఇలాంటి సంఘటన జరగకుండా నిర్వాహకులు, పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థసారధి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి, ఎమ్మెస్ రాజు, మేయర్ వసీం, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి, బిజెపి నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, లలిత్‌కుమార్ పాల్గొన్నారు.

శ్రీ భోగేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన దేవాలయ అర్చకులు - శ్రీ సర్వసిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ వారికి జిల్లా కలెక్టర్ ప్రశంస

పామిడి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు శ్రీ భోగేశ్వరస్వామిని ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవాలయ అర్చకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి రుద్ర సహిత జలాభిషేకం, అర్చనలు పూజలు చేశారు. శ్రీ భోగేశ్వరస్వామి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అక్కడ జరుగుతున్న దేవాలయ గోపురం నిర్మాణ పనులపై ఆరా తీశారు. దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు శ్రీ భోగేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేస్తూ ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ అనంత గజ గరుడ లక్ష్మినారాయణస్వామి దేవాలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేపట్టారు. అక్కడి దేవాలయం నందు శ్రీ సర్వసిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ వారు సనాతన ధర్మం హిందుత్వం ఉట్టిపడేలా రామసేతు నిర్మాణం రాముని అలంకారంలో బొజ్జ గణపయ్యను వానర సైన్యంతో రావన లంకకు బయలుదేరే ప్రత్యేక అలంకారంగా ముందు వరుసలో నిలపటాన్ని సందర్శిచిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వాహకులను ప్రశంశించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ ప్రభాకర్, ఆయాదేశాలయాల ధర్మకర్తలు మురళీధర్, సాయిప్రకాశ్, సభ్యులు కే.నారాయణమూర్తి, వెంకటరాముడు, అర్చకులు సోమశేఖరశర్మ, రాము, అనీల్, అర్యవైశ్య సంఘం అద్యక్ష ఉపాద్యక్షులు ఉపేంద్ర, నల్లయ్య, బి.వి.రత్నమయ్య, శ్రీ రంగ డబ్బీదార్ సుభేఫిర్కా అద్యక్షులు శ్రీనివాసరావు, శ్రీ సర్వసిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ జోజోడే కుమార్, అడ్వకేట్ దత్తు, భక్తాదులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను సన్మానిస్తున్న అర్చకులు.

వినాయక మండపాల్ని సందర్శించిన ఎమ్మెల్యే, ఎంపిలు

- అర్బన్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు - మండపాల నిర్వహకులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

వినాయక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృశ్యం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో జరుగుతున్న వినాయకుని వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, పార్థసారధిలు పాల్గొన్నారు. శనివారం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. అర్బన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కార్యకర్తలు, నాయకులకు అంతా శుభం కలగాలని ఆకాంక్షించారు. మరోవైపు ఆదివారం రోజు 4వ రోడ్డులో బోర్ వెల్ఫ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు భారీ గణనాథున్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తోపాటు ఎంపిలు అంబికా లోక్ష్మినారాయణ, బికె.పార్థసారధిలు సందర్శించారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు అంతా మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. భారీ ఎత్తున వినాయకున్ని ఏర్పాటు చేసిన బోర్వెల్ అసోషియేషన్ వారిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా అభినందించారు. మండపం వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులకు ఎలాంటి కల్గకుండా చూసుకోవాలని సూచించారు.

ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, బోర్వెల్ అసోషియేషన్ అధ్యక్షులు దళవాయి పెద్దమారప్ప, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దళవాయి వెంకటనారాయణ, వెంకటేష్, రమాదేవి, వడ్డే కుంచపు వెంకటేష్, జశ్వంత్ వ్యాస్, కురుబ మల్లికార్జున, బండి కాశీ విశ్వనాథ్, గుర్రం నాగభూషణం, నెట్టెం బాలకృష్ణ, ధనుంజయ్‌నాయకుడు, యుగంధర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి రూ. 60 లక్షల పంట ధ్వంసం

- బీఎన్ఎస్ 329(3), 324(4) సెక్షన్ల కింద నిందితులపై కేసు నమోదు
- హిటాచి, రెండు జేసీబీలు, ఒక డోజరుపై కూడా ఫిర్యాదు
- ప్రభుత్వం, రైతు మధ్య కోర్టు వివాదమున్న భూమిలో జోక్యం

మొన్నటి వరకు ఏపుగా పెరిగిన పంట

పంట పొలాన్ని అర్ధరాత్రి ధ్వంసం చేస్తూ బాధితురాలి కెమెరాకు చిక్కిన దుండగులు

దుండగులు చేతిలో ధ్వంసమైన అరటి, నిమ్మ, నేరేడు పంటలు

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 8, ప్రభాతవార్త

యాడికి మండలం రాయలచెరువులో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారు జామున వరకు కొందరు దుండగులు విధ్వంసానికి పాల్పడ్డారు. హైకోర్టులో ప్రభుత్వం, ఓ రైతు మధ్య వివాదం నడుస్తున్న భూమిలో జోక్యం చేసుకొని పచ్చని పంటను నాశనం చేశారు. నాలుగు యంత్రాలతో పాటు పెద్ద ఎత్తున తమ అనుచరులతో తరలివచ్చి పంటను పూర్తిగా నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా కూలిపోయిన విద్యుత్తు స్తంభాన్ని కూడా విద్యుత్తు అధికారులను లెక్కచేయకుండా, వారి ప్రమేయం లేకుండా తామే మరో విద్యుత్తు స్తంభాన్ని అప్పటికప్పుడు తీసుకొని వచ్చి పునరుద్ధరించడం గమనార్హం. బాధితురాలు నర్రా పద్మజ, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యాడికి మండలం రాయలచెరువులో నర్రా పద్మజ భర్త నర్రా రంగస్వామికి చెందిన సర్వే నం. 258-ఎ లోని 1.75 ఎకరాల్లో ఆమె తమ్ముడు చెరుకూరి వెంకటనారాయణ(బాబు) 150 నేరేడు చెట్లను, 100 టెంకాయ చెట్లను, 100 నిమ్మచెట్లను సాగు చేస్తున్నాడు. 5 ఏళ్లుగా సాగవుతున్న ఈ చెట్ల మధ్యన శనివారం తెల్లవారు జామున శబ్దాలు వినిపించడంతో సమీపంలోని తమ ఇంటిలో నిద్రిస్తున్న నర్రా పద్మజ నిద్రలేచి పరిశీలించింది. ఏవో యంత్రాలు పంటను తొలగిస్తున్నట్లు తోచడంతో సంఘటనా స్థలానికి వెళ్లింది. ఒక హిటాచి, రెండు జేసీబీలు, ఒక డోజరుతో కొందరు వ్యక్తులు టెంకాయ, నేరేడు, నిమ్మ చెట్లను పూర్తిగా నేలమట్టం చేసి ఒక్కో వైపు తోచేస్తున్నారు. అడ్డుకోబోయిన తనను పక్కకు తోచేసి, పూర్తిగా తొలగించిన పంటను అటూ ఇటూ ఒడ్డుకు తోచేశారని ఆమె పేర్కొంది. అంతలో నేను నా చరవాణిలో ఆ దృశ్యాలను చిత్రీకరించే ప్రయత్నం చేస్తుండగా మాజీ ఎంపీపీ రంగయ్య ఓ దళిత వ్యక్తిని నా చరవాణిని లాక్కోమని పురమాయించాడని బాధితురాలు పద్మజ వాపోయింది. మరో వైపు జేసీబీలు తగలడంతో విద్యుత్తు స్తంభం కిందపడిపోతున్నప్పుడు తనపై ఎక్కడ పడుతుందోనని తాను ఇంటికి తిరిగి వచ్చానని ఆమె తెలిపింది. మా తమ్ముణ్ని ఆర్థికంగా నష్టపరచాలనే ఉద్దేశంతోనే మాజీ ఎంపీపీ రంగయ్య, పరిమి చరణ్, మదమంచి శివ ప్రసాద్, చాకలి గుర్రప్ప, బలిజ ఈశ్వరయ్య, మదమంచి రాఘవ, నెట్టికంఠయ్య, ఉసేనప్ప ఇంకా కొంతమంది వ్యక్తులు గుంపుగా వచ్చి యంత్రాలతో పంట పొలాన్ని నేలమట్టం చేశారని బాధితురాలు పద్మజ తెలిపింది. డ్రిప్పుతో సహా నాశనం చేయడంతో తమకు దాదాపు రూ. 60 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆమె వివరించింది. తన తమ్ముడు అందుబాటులో లేకపోవడంతో తమ బంధువులతో కలసి వచ్చి యాడికి పోలీసులకు ఫిర్యాదు చేశానని, నిందితులపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు ఆమె పేర్కొంది. ఈ ఫిర్యాదుపై సెక్షన్ల కింద నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ మసాల ఈరన్న తెలిపారు.

ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం..!
-వెంకటనారాయణ(బాబు), బాధితుడు.

ప్రస్తుతం మేము అనుభవంలో ఉన్న సర్వే నం. 258-ఎ లోని 2.71 ఎకరాల భూమి విషయంలో రెవెన్యూ శాఖకు, మాకు మధ్య హైకోర్టులో వివాదం నడుస్తోంది. ఈ వివాదం పరిష్కారం కాకుండానే రాయలచెరువుకు చెందిన కొందరు దుండగులు సదరు భూమిలో చొరబడి ధ్వంసం చేయడం వారి దౌర్జన్యానికి నిదర్శనం. ఈ సంఘటనలో పాల్గొన్న వారందరిపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు వేస్తున్నాం. ఈ నిందితుల అరాచకాలపై పోలీసు ఉన్నతాధికారులకు, పర్యావరణ శాఖ అధికారులకు, మానవ హక్కుల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తున్నాం.

అక్షరాస్యత శాతం మరింత పెరగాలి

- అనంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

అనంతపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం బుక్కరాయ సముద్రం మండలం వెంకటాపురం గ్రామంలోని ఆర్డిటి పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొనిజిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ.. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, కచ్చితంగా అందరూ చదవడం, రాయదుర్గం నేర్చుకోవాలని, ఈ విషయం జిల్లాలో అందరికీ తెలియజేయాలన్నారు. బాగా చదువుకున్నజ్ఞమిళలను ఇతర మహిళలతో ఇంరాక్ట్ చేయాలని, అక్షరాస్యత శాతంపెంచేందుకు కృషి చేయాలన్నారు. కుటుంబంలో ఉన్న మహిళల్లో చదువుపై అవగాహన ఉంటే వారికి వారే సొంత నిర్ణయాలు తీసుకోవచ్చన్నారు. ఆడపిల్లలకు తొందరగా పెళ్లిళ్లు చేస్తున్నారని, జిల్లాలో ఆడప్లిలల చదువు కూడా ఎంతో ముఖ్యమని, తక్కువ వయస్సులో పెళిళ్లు చేయరాదని, చదువుకోవాలని అందరిలో మార్పు రావాలన్నారు. చదువు రఆని వారికి వివిధ నైపుణ్య శిక్షణలు, విద్య, ఐసిడిఎస్ కార్యక్రమాలు, పొదుపు సంఘాల్లో మంచి విషయాలు తెలియజేస్తూ వారిని ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఓబులమ్మ, ఐసిడిఎస్ పిడి బిఎస్, శ్రీదేవి, వయోజన విద్యా శాఖ డిడి కె.ఆంజినేయులు, ఇన్‌చార్జ్ డీఈఓ కృష్ణయ్య, ఎంఈఓ-2 లింగానాయక్, ఎంపిడిఓ తేజోష్ణ, ఎంపిపి సునీత, గ్రామ సర్పంచు వసంతకుమారి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

02ATP08_02ATP08.qxd 08-09-2024 PM 11:13 Page 1

యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లాస్థాయి టీచర్ క్రీడా పోటీలు విజయవంతం

- బోధనతోపాటు ఉపాధ్యాయులకు క్రీడలు ఎంతో ముఖ్యం: మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

యుటిఎఫ్ ఏర్పరిచిన సమావేశంలో మాట్లాడుతున్న మీజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా స్థాయి టీచర్స్ క్రీడా పోటీలను మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నేడు షటిల్ బ్యాట్స్ మెంట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టోర్నమెంట్, 100, 200, 400 మీటర్స్ పరుగు పందెం జవాలిన్‌తో పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శ్రీ సత్యసాయి జిల్లా యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎం.సుధాకర్ జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న మాట్లాడుతూ.. యూటిఎఫ్ అధ్యక్షతన, అధ్యాపనం, సామిజిక స్పృహ అనే సిద్ధాంతాలతోపని చేస్తూ, ఉపాధ్యాయ హక్కుల కోసమే కాకుండా సామాజిక సేవలలో కూడా అగ్రగామిగా ఉంటుందని దానిలో భాగంగా కరోనా1, కరోనా 2 సమయంలో ఉమ్మడి జిల్లాలో వలస కూలీలకు యుటిఎఫ్ చేసి సేవలు ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిలిచిందని, ఉపాధ్యాయ లోకంలో ఇది చిరస్మరణీయ సేవా కార్యక్రమం అని జయచంద్రారెడ్డి సుధాకర్‌లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల జిల్లా స్థాయి క్రీడా పోటీలనులో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం వల్ల ఒత్తిడి లేని బోధనను కొనసాగించుటకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలియజేశారు. అదే విధంగా ఉపాధ్యాయులకు సంబంధజంచిన జిఓ నెంబర్ 117 గురించి ముఖ్య మంత్రికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఈ జీవో పైన పూర్తి అవగాహనతో ఉన్నారని త్వరలోనే ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటారని తిప్పేస్వామి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా యుటిఎఫ్ ఈ రకంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని యుటిఎఫ్ నాయకులను కొనియాడారు.

జూనియర్ కాలేజ్ ఆవరణంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

అనంతరం క్రీడా పోటీలలో గెలుపొందిన విన్నర్, రన్నర్లకు జయచంద్రారెడ్డి సుధాకర్, భూతన్న చేతుల మీదుగా ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు బాబు టోర్నమెంట్ కన్వీనర్ తహశీల్దార్ వలి, హరికృష్ణ, మాలింగప్ప జిల్లా కార్యదర్శిలు నరేష్‌కుమార్, సీనియర్ నాయకులు నారాయణస్వామి, గంగాధర్, మారుతీ జోగప్ప రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, పట్టణ అధ్యక్షుడు మనోహర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్ తదితరులు వివిధ మండలాల డి.నరసింహప్ప మూడ్ల గిరియప్ప, కదురన్న, నంజప్ప, ఈశ్వర్, విశ్వేశ్వర్, గుమ్మన్న, అనిల్‌కుమార్, శ్రీకాంత్, లోకేష్ ప్రసాద్, శివశంకర్, రామాంజినేయులు, యూటిఎఫ్ కామ్రేడ్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఆర్టీసి బస్సు బోల్తా

- ముగ్గురికి స్వల్పగాయాలు

గాయపడిన డ్రైవర్ లక్ష్మయ్య, పాటు కండక్టర్, మహిళ మంగమ్మ

బత్తలపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం కదిరి జాతీయ రహదారిపై శనివారం ఆర్టీసి బస్సుబోల్తా పడడంతో ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం డిపోకు చెందిన ఆర్టీసి బస్సు శనివారం ఉదయం నల్లమాడ నుండి అనంతపురంకు 30మంది ప్రయాణీకులతో వ స్తోంది, బస్సు మండలంలోని గుమ్మళ్లకంట బస్టాప్ సమీపంలోకి రాగానే బస్సు అదుపుతప్పి పొలాల్లోకి వెళ్లింది. అనంతరం రోడ్డుపక్క గోతిలోకి వెళ్లి అక్కడే వున్న రాయిని గుద్దుకుని బొల్తాపడింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ లక్ష్మయ్య(అశోక్‌నగర్), కండక్టర్ రాజశేఖం (గార్లదిన్నె)తో పాటు పామిదుర్తికి చెందిన గంగమ్మలు గాయపడ్డారు. బస్సు బొల్తాపడడం గమనించిన పొలాల్లోని వ్యక్తులు, కాలనీవాసులు వెంటనే అక్కడికి చేరుకుని బస్సులోని ప్రయాణీకులను కిందకు దించారు. గాయపడిన వారిని బత్తలపల్లి ఆర్టీటికి తరలించారు.

బోల్తాపడిన ఆర్టీసి బస్సు

ఈ ప్రమాదంలో ప్రాణాపాయం తప్పడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న బత్తలపల్లి ఎస్ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారు ప్రథమ చికిత్స అనంతరం స్వగ్రామాలకు వెళ్లారు. సాయంత్రం ఆర్టీసి అధికారులు బస్సును డిపోకు తరలించారు.

వీలైనన్ని కేసులు పరిష్కరించండి

- జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త

జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

సెప్టెంబర్ 14వ తేదిన కోర్జులలోజాతీయ మెగాలోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతోందని, కక్షిదారులు వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న సూచించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పోలీసు అధికారులు, ఎస్ఐ, కోర్టు కానిస్టేబుళ్ళతో ఎస్‌పి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, గ్రామాలపై పట్టు ఉన్న అధికారులు జాతీయ మెగా లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో వారి వారి కేసులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుంటేముఖ్యంగా యేళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ, సమయం తగ్గుతుందని, ఇరుపక్షాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు నెలకొంటాయనివారికి తెలియజేయాలన్నారు. కేసుల విషయంలో కక్షిదారులకు ఉన్న అపోహలనుతొలగించి వారి సమ్మతితో ఇరువర్గాలు ఒప్పించి రాజీ చేయడం వల్ల పోలీసులపై ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడుతుందన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

జిల్లా పోలీస్ కార్యాలయం నందు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా పోలీస్‌కార్యాలయం నందు వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చవితి పండుగనుపురస్కరించుకొని జిల్లా పోలీస కార్యాలయంలో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటుచేసిన శాస్త్రోక్తంగా వేడుకలను నిర్వహించారు. దిశ డిఎస్‌పి, పుట్టపర్తి ఇన్‌చార్జ్ డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు, కుటుంబ సమేతంగా వేదపండితుల సమక్షంలో వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకల విఘ్నాలను తొలగించే ఆ గణనాథుడు కోరికలను నెరవేర్చిసకల విజయాలను పోలీస్ శాఖ మరియు ప్రజలకు అందించాలని ప్రార్థించినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఎఆర్, ఆర్ఎస్ఐ ప్రదీప్ సింగ్, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైనా ప్రజలు వెంటనే 100కు సమాచారం అందించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్న కోరారు. నిమజ్జన కార్యక్రమం నిర్ణీత సమయం ప్రకారం చేయాలని, రాత్రివేళ మండపాల వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయానా ్నరు.

సీనియర్ జర్నలిస్టు జయరామిరెడ్డికి భారత సేవారత్న అవార్డు

పుట్టపర్తి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త

సోమలరాజు ఫౌండేష్ తన 12వవార్షి కోత్సవం సందర్భంగా అవార్డు ప్రదానోత్సవ నిర్వహిస్తున్న సందర్భంగా సీనియర్ జర్నలిస్టు టి.డి.జయరామి రెడ్డికి భారత సేవాత్న అవార్డులను అందించనున్నట్లు నిర్వహకులు తెలియ జేశారు. నల్లమాడ మండలం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన టి.డి.జయరామిరెడ్డి భారత సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారని, ఈ అవార్డును సెప్టెంబర్ 14వ తేదిన బెంగుళూరులోని జక్కూరు వేదికగా అందజేయడం జరుగుతుందన్నారు. జయరామిరెడ్డికి ఈ అవార్డు రావడం పట్ల పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గణేష్ వేడుకల్లో జడ్పిటిసి ఉమేష్

వేడుకల్లో జడ్పిటిసి ఉమేష్

అగళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

గణేష్ వేడుకల్లో జడ్పిటిసి ఉమేష్ పాల్గొన్నారు. అగళి బసవనగుడిలో ఏర్పాటు చేసిన గణపతితోపాటు బోయ వధిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని పూజలో వడగుంటనపల్లిలో ఏర్పాటు చేసిన గణేష్ వేడుకల్లో జడ్పిటిసి పాల్గొన్నారు. గణపతిని ఏర్పాటు చేసిన అనంతరం రకరకాల పూలతో, గరికతో అలంకరించారు. బొజ్జ గణపయ్యకు ఇష్టమైన కుడాలను చేసి స్వామి ముందు ఉంచారు. మహా మంగళ హారతి, అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు మేమయ్య

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:

ప్రత్యేక అలంకరణలో పూజలు అందుకుంటున్న వినాయకుడు

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు మేమయ్య అంటూ భక్తులు వినాయక చవితిని ఘనంగా జరుపుకున్నారు. వినాయక చవితినిని పురస్కరించుకొని డి.హీరేహాళ్ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో వివిధ రకాల పేర్లతో, పలు రకాల ఆకారాల్లో వెలసిన వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారికి మండపాలు ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారికి మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి ఇష్టమైన షడ్రోపేతమైన పిండి వంటలు, వివిధ రకాల పళ్ళతో నైవేద్యాలు ఏర్పాటు చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని కోట ప్రాంతంలో 8వినాయక వినరగహాలు, పేటలో 12విగ్రహాలు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో 38విగ్రహాలను ఏర్పాటుచేసి చిన్నారులు, యువకులు, ఆయా సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వినాయకుడి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి చర్యలు చేపట్టారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

నాగ దేవునిపై నృత్యం చేస్తున్న వినాయకుడు

బెలుగుప్ప, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో వినాయక దేవాలయంలో ఆదివారం వినాయకున్ని వెండి ఆభరణాలతో అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అందులో భాగంగా క్లౌడ్‌కింగ్స్ సంఘం వారు నిర్వమించిన వినాయకున్ని వచ్చిన వారందరికీ భజనలు చేస్తూ అన్నదాన కార్యక్రమం సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

వెండి ఆభరణాలతో అలంకరించిన వినాయకుడు

సరిత హత్యకు గురికావడం అత్యంత బాధాకరం... ఎమ్మెల్యే

సరిత బౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల పరిధిలోని శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన సరిత(21)ఏ యువతి దారుణ హత్యకు గురికావడం అత్యంత బాధాకరమని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి ఆయన శిరిగేదొడ్డి గ్రామానికి చేరుకొని సరిత మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రేమ పేరుతో సదరు యువతి నిండు జీవితాన్ని పోగొట్టుకోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యువతి హత్యపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి నింధితుడిని కఠినంగా శిక్షి పడేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు. యువతఇ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా గుమ్మఘట్ట మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సనన్న, తెదేపా నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

విజయవాడ నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగర వాసులు వరద నీటిలో చిక్కుఒని అతలాకుతలం అయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం విధితమే.. వరద వరద బాధజుతుల సహాయార్థం కోసం ధర్మవరం స్పందన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తొలిత రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌లను మర్యాద పూర్వకంగా కలిసి వరద బాధజుతుల సహాయార్థం కోసం మా వంతు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. అనంతరం తమిళనాడులో ఈ రోడ్డులో గల ఓ ఫ్యాక్టరీ నుంచి 3 దుప్పట్లు తెప్పించి మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా డాక్టర్ బషీర్ వరద బాధితులకు పంపిణీ చేశారు. దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో సహకారం అందించిన, ఆంధ్రప్రదేశ్ డిస్టిక్ మేనేజ్‌మెంట్ ఐజి మురళీమోహన్, హెల్త్ కమిషనర్ వారి కిరణ్, ఆరోగ్యశాఖ మంత్రి సహాయకులకు డాక్టర్ బషీర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వచ్ఛందంగా రహదారిలో గుంతలు పూడ్చిన ఆటోడ్రైవర్లు

గుంతలు పూడ్చుతున్న ఆటో డ్రైవర్లు

గుడిబండ, సెప్టెంబర్ 8 ప్రభావార్త

గుడిబండ మండలంలోని ఆటో డ్రైవర్లు గుడిబండ నుంచి రొళ్ల మండాలనికి వెళ్లే రమదారిలో ఏర్పడిన గుంతలను స్వచ్ఛందంగా మట్టిని వేసి తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు. ఈ సందర్భంగా గుడిబండ నుంచి రొళ్ల వెళ్లేందుకు ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా మరమ్మత్తులు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని చాలా గ్రామాలకు సరైన రోడ్లు సౌకర్యం లేదని కావున ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, రఘు, ఖలందర్, పరమేష్, షాజహాన్ తదితర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

కంబదూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని నూతిమడుగులో ఆదివారం విషాద ఘటన చోటు చేసుకుంది. వివాహిత హారిక (24) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని కళ్యాణ్ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మ హత్యకు గల కారణాలు తెలియ రాలేదు. పోలీసుల విచారణ చేపడుతున్నారు.

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరగాలి

- అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం..

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలిస్తున్న నాయకులు అధికారులు

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో గణేష్ నిమజ్జనం జరిగే చెరువు ప్రాంతాన్ని ఆదివారం మంత్రి సిబ్బంది పోలీసువారితో కలసి పరిశీలించారు. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి మంత్రి రెండు జెసిబిలను ఏర్పాటు చేసి వాటితో ప్రదేశాన్ని చదును చేయించారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్‌కుమార్ నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించి వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి సత్యకుమార్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించినట్లు ఆయన చెప్పారు. వినాయక చవితిని ధర్మవరం ప్రజల మధ్య జరుపుకోకపోవడం చాలా వెలితిగా ఉందని మంత్రి తెలిపారు. ఆ వినాయకుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ముఖ్యంగా ధర్మవరం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజల కోరికలు సిద్ధించాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి డి.చెర్లోపల్లి నారాయణస్వామి, వన్‌టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్, టూటౌన్ సీఐ రెడ్డప్ప, డిఎస్సీ టి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన వినాయకులు

బత్తలపల్లిలో కొలువుదీరిన గణపయ్యలు

బత్తలపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలలో వాడవాడలా వినాయక విగ్రహాలను కొలువుదీర్చారు. శనివారం వినాయక చవితి పండుగ ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ వినాయకులను కొలువుదీర్చారు. ఈ సందర్భంగా వినాయకునికి ఇష్టమైన వంటలు, ఫలాలు, పత్రాలు, నైవేద్యం సమర్పించి ప్రతేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటిలోనూ వినాయక విగ్రహాన్ని వుంచి పూజలు చేశారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన మండపాలను అందంగా రంగుల దీపకాంతులతో అలంకరించారు. చిన్నారులు మండపాల దగ్గర కేరింతలు కొడుతూ అనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా భక్తిపాటలు పెట్టడంతో పాటు కొన్ని చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం సాయంత్రం కొందరు వినాయకులను నిమజ్జనం చేయగా, కొందరు వీధులలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అప్పగించారు. ఎస్ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో మండపాల వద్దకు చేరుకుని పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు.

అనంతపురం నగరంలోని తపోవనంలో క్రేజీ బాయ్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హంస వినాయకుడు.

చిగతుర్పిలో ఘనంగా వినాయక నిమజ్జనం

గుడిబండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వినాయకుడిని ఊరేగిస్తున్న దృశ్యం

గుడిబండ మండలపరిధిలోని చిగతుర్పి గ్రామంలో వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు వినాయకుడి విగ్రహాన్ని గ్రామ వీధులలో ఊరేగించి చిగతుర్పి గ్రామ చెరవులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు హనుమంతరాయప్ప, లాయర్ ప్రకాష్, నాగేంద్ర, తిమ్మరాజు, ప్రజ్వల్, రంగనాథ్, దేవరాజు, రవిరాజ్, గోవర్ధన్, క్రిష్ణమూర్తి, విజయ్, మోహన్, నాగేశ్వర్, నాగేష్, శ్రీనివాస్, సాయి తదితర యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సొంత నిధులతో పారిశుద్ధ్య పనులను చేపట్టిన రైతు నారాయణమూర్తి

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న నారాయణమూర్తి

గుడిబండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని ముద్దిగుబ్బ గ్రామంలో శంకరగల్లు గ్రామానికి చెందిన రైతు ఎంజి నారాయణమూర్తి పారిశ్దద్య పనులను చేపట్టారు. గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించేందుకు తన సొంత ఖర్చులతో 25 మంది కూలీలను పెట్టి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, శ్రీ ఆంజినేయస్వామి దేవాలయం, గ్రామంలోని వీధులలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకొని నేను నా సొంత ఖర్చులతో గ్రామంలో పిచికారి మొక్కలను తొలగించానని గ్రామం పరిశుభ్రంగా ఉండాలని నాకు చేతనైనంత సాయం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రిటైర్డ్ హెచ్ఎం కిష్టప్ప, నాగేంద్రగౌడ్, గంగాధర్, రంగయ్యగౌడ్, శివరాజు, ఎల్ఐసి ఏజెంట్ పిఎం లక్ష్మినరసప్ప తదితరులు పాల్గొని మాట్లాడారు. ఒక సామాన్య రైతు మా గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టడం ఆయన మానవత్వానికి నిదర్శనమని నారాయణమూర్తి కొనియాడారు.

పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు మృతి

అగళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరిగేపల్లి పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు సిద్ద గంగప్ప (40) ఆకస్మికంగా లో బిపి అయి గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి వైద్ యం కోసం కర్ణాటక రాష్ట్రం శిరకు వెళ్లగా లో బిపి అయి మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పాల్లలు ఉన్నారు. సిద్దగంగప్ప, పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే వారని సిద్దగంగప్ప అకాల మృతి తీరని లోటు అని పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. సిద్దగంగప్ప మృతికి సర్పంచు జడ్పిటిసి ఉమేష్, లక్ష్మమ్మ, లింగప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు.

03ATP08_03ATP08.qxd 08-09-2024 PM 11:15 Page 1

సిద్ధేశ్వరంతోనే రాయలసీమకు సాగునీరు

- సిద్ధేశ్వరం సీమ పాటను ఆవిష్కరించిన అతిథులు

- రచయిత, గాయకులు డాక్టర్ సిగిలిరేవు రామాంజినేయులకు వక్తలు ప్రశంసలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

సిద్ధేశ్వర ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలులో జలసాధన సమితి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు డాక్టర్ సిగిలిరేవు రామాంజినేయులు రచించిన గానం చేసిన సిద్ధేశ్వరం అనే రాయలసీమ పాట ఆవిష్కరణ సభ నిర్వహించారు. రాయలసీమ యునై టెడ్ ఫోర్స్ అధ్యక్షులు, సీమ ఉద్యమకారులు తిప్పిరెడ్డి, నాగార్జున రెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలవనరుల శాఖ విశ్రాంత ఇంజినీర్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి హాజరై సిద్ధేశ్వరం పాట సీడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతానికి అన్ని రాజకీయ పార్టీలు, పాలకులు ద్రోహం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ సస్యశ్యా మలమవుతుందన్నారు. అందుకే సిద్ధేశ్వరం ప్రాజెక్టు అవసరాన్ని తెలియజేస్తూ ఎంతో శ్రమకోర్చి ఈ పాటను సీమ ప్రజలకు కానుకగా ఇస్తున్నామన్నారు. సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ.. సీమప్రజలకు సాగునీటి అవసరాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులు మరెన్నో జరగాలన్నారు. సీమ ప్రజా సంకల్పం నీ ఏకతాటి పైకి వచ్చి సిద్ధేశ్వరం ప్రాజెక్టును నిర్మించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సిద్ధేశ్వరం పాటను అద్భుతంగా రచించి గానం చేసిన రామాం జినేయులును వక్తలు అభినందించారు. విశిష్ట అతిథులుగా జలసాధన సమితి అధ్యక్షులు రామ్‌కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బండ్ల ప్రభాకర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామి, సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, మ ఆనవ హక్కుల వేదిక బాషా, కుందూ పరివాహక పోరాట సమితి నాయకులు కామిని వేణుగోపాల్‌రెడ్డి, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు సదాశివరెడ్డి, భారతి వికాస ప్రజా రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ అప్పిఎడ్డి హరినాథరెడ్డి, అనంతపురం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ జెన్నే ఆనందకుమార్, డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, రచయిత, గాయకులు రామాంజినేయులు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో రాయలసీమ సోషల్ మీడియా ఫోరమ్ అధ్యక్షులు అశోక్ వర్ధన్‌రెడ్డి, రాయలసీమ ఉద్యమకారులు రాయలసీమ జనార్ధన్, రవిశంకర్‌రెడ్డి, సీమకృష్ణ, రవికుమార్, దాసరి నాగరాజు, సిద్దార్థి సుభాష్ చంద్రబోస్, డాక్టర్ తవ్వ వెంకటయ్య, శ్రీరాములు, వేమన మఠం చంద్ర మోహన్, గోపాల్, చంద్రప్ప, క్రాంతి నాయుడు, ఎస్.ఓబుల్‌రెడ్డి, శేషమూర్తి, రాజా రాయలసీమ, చంద్రమోహన్‌రెడ్డి, మల్లె జగదీష్, మధనమోహన్‌రెడ్డి, నగర బాలాజీ, రాజు నాయుడు, మల్లికార్జున నాయక్, సాకే హరి, ప్రకాష్‌రెడ్డి, హరినాయుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు చంద్రప్ప, కళా బృందం తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ కళాబృందం, నాయకులు జంగం శ్రీనివాస్, సాధు శేఖర్ ఆలకించిన సీమ ప్రజా చైతన్య గేయాలు ఎంతగానో అలరించాయి. రాయలసీమ రుచులతో నిర్వాహకులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం విశేషం.

పాటల సిడిని విడుదల చేస్తున్న దృశ్యం

పోరాటాలతోపాటు సేవా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

గత వారం రోజులుగా విజయవాడలో తీవ్ర వర్షాలు రావడంతో విజయవాడ నగరంలో లక్షలాది మంది ఇల్లు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులుగా మారిపోయారు. ఆపదలో ఉన్న విజయవాడ ప్రజలను ఆదుకోవడం కోసం అనంపతురం జిల్లా ఎస్ఎఫ్ఐ టీం బయల్దేరింది. గత మూడు రోజులుగా విజయవాడ నగరంలో సింగనగర్, నందమూరి నగర్, ఆర్ఆర్ పేట ఫైవ్ లైన్ ఏరియాలో వరద బాధజతులను వరద ముంపు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించడం వరద బాధితులకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకులు, పాలు, బ్రెడ్లు, వాటర్ బాటిల్, ప్రతిరోజు 2వేల మందికి భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ.. విజయవాడ నగరంలో వరదలకు ముప్పు ప్రాంతాలలో నివాసముంటున్నటువంటి ప్రజలకు విద్యార్థులు యువత ప్రజలు ముందుకు వచ్చి ఆదుకోవాలని అందరు కూడా సహాయం చర్యల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివ, ఎస్కేయూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వంశీ, ఎస్ఎఫ్ఐ అనంతపురం నగర ఉపాధ్యక్షుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకై వెళ్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

కదిరి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక ఎస్టిఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సీనియర్, సబ్ జూనియర్ విభాగంలో హ్యాండ్ బాల్ పోటీలలో జిల్లా జట్టు ఎంపికైంది. ఆదివారం జరిగిన క్రీడల్లో సెలక్షన్ ట్రైల్స్‌లో 100 మంది క్రీడాకారులు పాల్గొ న్నారు. ఇందులో అత్యంత ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. సబ్ జూనియర్ జట్టుకు జశ్వంత్‌నాయక్, సాయికుమార్, విశ్వనాథ్, వేణు, సిద్దార్థ, మంజునాథ్, యోగేందర్, వంశీ, పవన్, సురేష్, ప్రశాంత్, చరణ్, మహేశ్వర్, భరత్‌లు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. స్టాండ్‌బై ధనుష్, హరీష్, బాలాజీ, సీనియర్ జట్టుకు సంబంధించి డేనియల్, యాసిర్, భరత్, మహ్మద్ అనీఫ్, మల్లికార్జున, అరుణ్‌కుమార్, భరత్, మహేష్, తనయ్, సాధిక్, ఫైజాన్, కుమార్, ప్రవీణ్‌నాయక్, నారాయణ స్వామి, బ్రహ్మ పుత్రా రెడ్డి, తిరుమలేష్‌లు ఎంపి కయ్యారు. స్టాండ్‌బై అభిరామ్, విశాల్ నాయక్, నందకిషోర్‌లు ఎంపికైనట్లు జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్, కార్యదర్శి మహేష్, వంశీ ప్రసన్నకు మార్‌లు తెలిపారు.

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

వాడవాడల వినాయకుని విగ్రహాలు - వైభవంగా వినాయకచవితి ఉత్సవాలు

పామిడి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగను పురస్కరించుకుని శనివారం పట్టణం, రూరల్ ప్రాంతాల్లోని వాడవాడల వినాయ కుని విగ్రహాలు ఏర్పాటయ్యాయి. పలుచోట్ల ఏర్పాటైన వినాయకున్ని దర్శించుకుని పూజలను నిర్వహిస్తూ ప్రసాదాలను స్వీకరిస్తున్న భక్తులతో ఆయాప్రాంతాలు సందడి సందడిగా కనిపించాయి. చిన్నపాటి వినాయకుని విగ్రహాలను, పూజ సామాగ్రిని కొనుగోలు చేయటానికి వచ్చిన ప్రజానికంతో పట్టణం కిటకిటలాడింది. రూరల్ గ్రామాలకు సైతం వినాయకుని విగ్రహాలు తరలిపోవటం గత ఏడాది నెలకొ ల్పిన విగ్రహాలకంటే ప్రస్తుతం అధిక ంగానే వినాయకుని విగ్రహాలు ఏర్పాటైనట్లు తెలుస్తోంది. కుల,మతాలకు అతీతంగా వినాయకుని విగ్ర హాలను నెలకొల్పిన భక్తులు ప్రత్యేక పూజలను చేపడుతూ వినాయకచవితి ఉత్స వాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిద రకాలుగా వినాయకుని విగ్రహాలు తయారు కావటం, పలు వేశాదారణలతో ఏర్పాటైన వినాయ కుని విగ్రహాలు ప్రత్యేక ప్రత్యేక ఆకర్శనగా నిలిచాయి. శ్రీ అనంత గజ గరుడ లక్ష్మినారాయణస్వామి దేవాలయం నందు 30వ వార్షికోత్సవాన్ని పురష్కరి ంచుకుని శ్రీ సర్వసిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ వారు ప్రతిఏటా సనాతన ధర్మం హిందుత్వం ఉట్టిప డేలా రా మసేతు నిర్మాణం రాము ని అలంకరణలో బొజ్జ గణపయ్యను రావనలంకు వానర సైన్యంతో లంకకు బ యలుదేరే అలంకరణ ప్రత్యేక ఆకర్శనగా నిలిచింది. వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరంటూ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులఆదేశాలతో విగ్రహాల ఏర్పాటుపై నిర్వాహకులతో పోలీసులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తినా మేమే బాధ్యులమని వారితో ఒప్పంద పత్రాలను తీసుకున్నారు. వినాయకుని విగ్రహాలు ఏర్పాటైన ప్రాంతా లను పోలీసులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

ప్రత్యేక ఆకర్శనగా నిలుస్తున్న శ్రీ సర్వసిద్ధి వానయక ఫ్రెండ్స్ సర్కిల వారు నెలకొల్పిన వినాయకుడు.

గణపతి బప్పా మోరియా - విడవాడలా వినాయక మండపాలు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

భాద్రపద మాసం చవితిని పురస్కరించుకొని వినాయక చవితి ఉత్సవాలు అనంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి మీద ప్రాంతాల నుంచి గణనాథుడు మండపాలకు చేరుకు న్నారు. శనివారం వినాయక చవి తిని పురస్కరించు కుని మండపాలలోనూ వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి వాడలోను వారి శక్తి కొలది వినాయకులను ఐదు అడుగుల నుంచి 22 అడుగుల ఎత్తు వరకు ఏర్పాటు చేసి ప్రాకారాలు విద్యుత్ చారాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వైవిద్య భరితంగా గణనాథుని ప్రతిమలను తయారు చేశారు. సప్తగిరి సర్కిల్‌లో వివిధ దేవత మూర్తుల విద్యుత్ చారలతో అలంకరణతో ప్రాంతమంతా తేజోమయంగా మారింది. ప్రతి వాడలోను విద్యుత్ చారలతో, భక్తి గీతాలతో ఆద్యాత్మికత సంతరించుకుంది. ఆలయాలలో సైతం వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటిలోను మామిడి తోరణాలతో రంగవల్లులతో అలంకరించి చవితిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం స్వామివారిని నిమజ్జనం చేశారు.

సప్తగిరి సర్కిల్‌లో.. ఎస్పీ కార్యాలయం జేఎన్‌టియు రోడ్...విఘ్నరాజ చౌక్, టవర్‌క్లాక్ సర్కిల్, బ్రిడ్జి కింద

ఎస్సీ హాస్టల్ విద్యార్థిని హత్య

- వడ్డిపల్లి సమీపంలో మృత దేహం లభ్యం - విచారణ చేస్తున్న పోలీసులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఎస్సీ హాస్టల్ విద్యార్థిని హత్యకు గురైన సంఘటన శనివారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. గుమ్మఘట్ట మ ండలం సిరిగి దొడ్డి గ్రామానికి చెందిన బోయ శిరీష్(21) అనంతపురంలో గిల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ గర్ల్స్ కాలేజీ హాస్టల్‌లో వసతి పొందుతూ డిగ్రీ మూడో సంవత్సరం చదువుతోంది. తన స్వగ్రామంలో దేవర ఉందని ఈ నెల రెండవ తేది వార్డెన్‌కు సెలవు చీటి ఇచ్చి వెళ్లిపోయింది. దేవర ముగించుకొని శని వారం ఉదయం 9:30 గంటలకు రాయదుర్గంలో తండ్రి కుమార్తెను అనంతపురంకు వెళ్లడానికి బస్సు ఎక్కించారు.

మధ్యాహ్నం ఒంటిగంటప్పుడు కూడా తమ కుమార్తెకు ఫోన్ చేసి ఎక్కడున్నావని అడగగా.. అన్నం తింటున్నానని, కొంత సేపటికి హాస్టల్‌కి వెళ్తానని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అయితే తర్వాత కుమార్తె సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ అయినట్లు తండ్రి చెబుతున్నారు. అయితే విద్యార్థిని వడ్డపల్లి కొండ గుట్టల్లో శవమై పడి ఉంది. అటుగా వెళ్లున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందిం చారు. పోలీ సులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం అనంతపురం ప్రభుత్వా సుపత్రికి తరలించారు. విద్యార్థిని తలకు వెనుక భాగంలో తీవ్ర గాయం అయినట్టు పోలీసులు గుర్తించారు. ఈ విద్యార్థిని వివరాలు తెలియకపో వడంతో పోలీసులు కూడా ఈ విద్యార్థిని వివరాలు తెలియజేయాలని సోషల్ మీడియా ద్వారా ఫోటోలు కూడా ఫోటో, వివరాలు తెలియజేయడం జరిగింది. ఈ విద్యార్థిని బోయ శిరీష తన కుమార్తె తన తండ్రి గుర్తించి పోలీసులకు ఫోన్ చేసి చెప్పడం జిగింది. వెంటనే ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన తన కుమార్తెను చూసి బోరున విలపించారు. తమ కుమార్తెను ఎవరు చంపారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పోలీసులు అనుమానా స్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిసింది. పోలీసులు కూడా ఆ విద్యార్థిని ఫోన్ కాల్ డీ టెయి ల్స్‌ను తెప్పించుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ హత్యకు సంబ ధించి పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

ప్రజలందరిని సుఖసంతోషంగా చూడు

వినాయక చవితి సందర్భంగా సిండికేట్ నగర్‌లో భక్తులకు అన్నదానం.

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 08ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని ప్రజలందరిని సుఖసంతోషమంగా ఉండే విధంగా చూడాలని వినాయక ఉత్సవ సమితి సభ్యులు, సర్పం చులు, ఎంపిటిసిలు,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రూరల్ మండల పరిధీలోని వివిధ పంచాయితీలో గ్రామ పెద్దలు, వినాయక ఉత్సవ సమితి సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల పూజ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఐక్యమత్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కుడా పంచాయితీలో కాలనీలోని గ్రామ పెద్దలు, ప్రజలు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. వినాయకుడు జిల్లా, రాష్ట్రాడు, రూరల్ మండలంలోని ప్రజలను, రైతులందరిని సుఖసంతోషంగా ఉండే విధంగా చూడాలని వినాయకుడుని కోరాడం జరిగిందన్నారు. అనంతరం సిండికేట్ నగర్‌లోని కింద,పై కాలనీ, మసీదు సమీపంలో వినాయక ఉత్సవ సమితి సభ్యులు వినాయక విగ్రహం వద్ద గ్రామ పెద్దలు కలసి ఐక్యమత్యంతో భక్తులకు టిఫిన్‌గా ఉగ్గాని మిరపకాయ బజ్జీలు, మధ్యాహ్నం,రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీలోని వినాయక ఉత్సవ సమితి సభ్యులు వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

సిండికేట్‌నగర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం.

ఏపిటిఎఫ్ సబ్ కమిటీ సమావేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన జిల్లా సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు హాజరై మాట్లాడుతూ.. ఏపిజిఎల్ఐ, జడ్జిపిఎఫ్ కార్యాలయాల్లో ఉన్న అపరిస్కృత సమస్యల్ని వెంనటే పరిష్కరించాలని లేని పక్షంలో ఆ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఏపిటీఎఫ్ సబ్ కమిటీ సమావేశంలో నేతలు పేర్కొన్నారు. సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవతం చేసి, ఎక్కువ మంది సభ్యులను చేర్చి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి పోస్టుకు పోటీ :

ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా గత కొంత కాలంగా పని చేస్తున్న బి.నరసింహులు ఇటీవల పదవి విరమణ పొందారు. ఆ పోస్టు కోసం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిళతోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అర్హులు. ఈ పోస్టుకు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పని చేస్తున్న హనుమప్ప, పాతిరెడ్డి పోటీ పడుతున్నారు. ఈ సందర్భంగా వీరిపై అభిప్రాయాలను సేకరించారు. 11 మంది సభ్యులతో 9 మంది సభ్యులు హనుమప్పను రాష్ట్ర కార్యదర్శిగా ఉండాలని తమ అభిప్రాయాలను తెలియజేసినట్లు తెలిసింది. రాష్ట్ర కమిటీకి పంపిస్తామని మాజీ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌లు, ప్రధాన కార్యదర్శి సిరాజు ద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.ప్రభాకర్, జిల్లా గౌరవ సలహాదారులు బి.వెంకటేష్, సబ్ కమిటీ సభ్యులు నాగ రాజు స్వామి, డేనియల్, మోహన్‌రెడ్డి, రాందాస్‌రెడ్డి, గాయత్రి, భాస్కర్, బొమ్మయ్య, నరేష్‌కు మార్, సతీష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి తదితరులు పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్ సబ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

విజయవాడకు తరలి వెళ్లిన గ్రేడ్ I కార్యదర్శులు,కార్మికులు

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:

విజయవాడలో అధిక వర్షాలు కురిసి వివిధ కాలనీలోని ఇల్లలోకి వర్షం నీరు చేరి ఆ కాలనీలో నివాసించే వరద బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్న సందర్భంగా వరద బాధితులకు అండగా నిలిసి వారికి సేవ అందించేందుకు అనంతపురం జిల్లాలోని వివిధ మండలలా నుంచి గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శులు రామకృష్ణ,మహమ్మద్ రఫి,వీరితో పాటు అనేక మంది కార్యదర్శులు, పంచాయితీ కార్మికులు, ప్లంబర్స్,ఎలక్ట్రిషన్లు వందలాది మంది శనివారం ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లి ఆదివారం ఉదయం వారికి కేటాయించిన కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టీ వరదల వలన అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు,డ్రైనేజీ కాలవలను గ్రేడ్ 1 కార్యదర్శులు పంచాయితీ కార్మికులతో శుభ్రం చేయించారు.

విజయవాడలోని వరద ప్రాంతాల్లో పరిసరాలను శుభ్రం చేస్తున్న అనంత పంచాయితీ కార్మికులు

దారణ హత్యకు గురైన విద్యార్థిని

:- బండరాయితో తలపై మోది హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు - మృతురాలు సిరిగేదొడ్డి చెందిన సరితగా గుర్తింపు

ఆత్మకూరు ఆగష్టు 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని వడ్డిపల్లి గ్రామ సమీపాన గల అటవీ ప్రాంతంలో శనివా రం డిగ్రీ విద్యార్థిని దారణ హత్యకు గురైంది.సిఐ హేమంత్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామానికి చెందిన బోయ సరిత (21) ఏళ్లు వయస్సు గల యువతిని గుర్తు తెలియని వ్య క్తులు బండరాయితో మోది దారణ హత్య చేశారు. గొర్రెల కాపరులు యువ తి మృతిదే హన్ని గుర్తించి పోలీసులకు సమాచారంను అందించా రన్నారు. ఘటనా స్థలా నికి చేరుకున్న పోలీ సులు హత్యకు గురైనా యువతి వివరాలు ఆరా తీయగా గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామానికి చెందిన బోయ వెంకటేను కూతురు సరితగా గుర్తించామని సిఐ తెలిపారు.మృతురాలి తల్లి దండ్రులను విచారించగా తమ కూతురు అనంతపురంలో గల ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతుందని,పండుగకు వచ్చిన అమ్మాయిని శనివారం రాయదుర్గంకు వచ్చి అనంతపురంకు బస్సు ఎక్కించి పంపామని తెలియజేశారని తెలిపారు.నా కూతురును హత్య చేసిన వ్యక్తు లను కఠినంగా శిక్షించాలని మృతురాలు బంధువులు అవేదన వ్యక్తంచే శారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హేమంత్‌కుమార్ తెలిపారు.

హత్యకు గురైనా సరిత

భార్యని కడతేర్చిన భర్త

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ ఫరిదిలోని బి.కొత్తపల్లి గ్రామంలో భార్యని కడతేర్చిన భర్త,వివరాల్లోకి వెళ్లితే వినాయకచవిత పండకగ రోజున దారునం చోటుచేసుకుంది.ఇదే గ్రామానికి చెందిన గం గాధర్ హనుమాన్‌కాలనిలో ఆటో తోలుకుంటూ జీవనం సాగించేవారు భార్య కళావతి(30) పై అను మానం పెంచుకోవడంతో రోజు మద్యం సేవించి ఇద్దరు గొడవ పడుచుండే వారు.శనివారం రాత్రి భార్యతో గొడవ పడినాడు,అనంతరం భార్య నిద్రిస్తున్న సమయంలో భర్త గంగాధర్ కిరికెట్ బ్యాట్‌తో తల పై బలంగా కొట్టడంతో తలకు భలమైయిన గాయాలై అక్కడికి అక్కడే మృతిచెంది నది.భార్య చని పోయిన విషయంతెలుసుకొని భర్త అక్కడినుండి పరారైయి నాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేయుచున్నారు.

మృతి చెందిన కళావతి

సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి పాటుపడుతాం

- టిడిపి సమన్వయకర్త ఆర్.ఆర్.రమేష్

పామిడి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడు తామని టిడిపి సమన్వయకర్త ఆర్.ఆర్.రమేష్ పేర్కొన్నారు. మండల పరిదిలోని నీలూరు, గజరాంపల్లి, జి.కొట్టాల గ్రామాల్లో ఆదివారం పర్యటించిన టిడిపి సమన్వయకర్త ఆర్.ఆర్.రమేష్ ఆయాగ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజలతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీలూరు రోడ్డు కోతకు గురై పొలాలకు రాకపోకలు సాగించేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్.ఆర్.రమేష్ తన సొంత నిధులను వెచ్చించి యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులను చేయిం చటంతో ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తుండటం గమనార్హం. జి.కొ ట్టాలలో పర్యటించిన ఆర్.ఆర్.రమేష్ రోడ్లు డ్రైనేజీ ముళ్ళ కంపల తొలంగింపు సమస్యలను పరి ష్కరించిన అనంతరం గజరాంపల్లికి చేరుకున్న ఆయన ఆక్కడి ప్రజలతో సమస్యలపై చర్చించి త్రాగునీటి సమస్యను పరిష్క రించా రు. ఇదేక్రమంలో విజయవాడ వరద బాదితులకు బాసటగా నిలుస్తూ ఆదు కోవాలన్న ఉద్దేశ్యంతో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయు డు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పార్టీ సమన్వయకర్త ఆర్.ఆర్.రమేష్ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయించి పట్టణంలో దుస్తులు నిత్యవసర సరుకులను శ్రేణుల ద్వార సేకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అంటూ గుమ్మనూరు ఈశ్వర్, ఆర్.ఆర్.రమేష్‌కు పలువురు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

నీలూరు రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

జి.కొట్టాలలో రోడ్డుపై డ్రైనేజీని పరిశీలిస్తున్న ఆర్.ఆర్. రమేష్.

మొక్కలు నాటుదాం పర్యవరణాన్ని కాపాడుదాం

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న శ్రీ కొండమీదరాయుడు స్వయంబూగా వెలసిన దేవరకొండ ఇక్కడికి ప్రతి రోజు ఎంతోమంతి భక్తులు దైవదర్శనానాకి వస్తూఉంటారు.ఈ పవిత్రమైన ప్రదేశంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని మరింత పెంచేందుకు శిద్దరాంపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కొళ్లాపురమ్మ దేవాలయం ధర్మకర్త, బుక్కరాయసముద్రం మాజి సర్పంచు పూలకుంట అక్కులప్ప ఆధ్వర్యంలో వినాయకచవితి న దేవంకొండలో బిలవ పత్రం,జమ్మీ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నారాయణ స్వామి ,యల్లప్ప ,హుసేన్,శ్రీధర్,తదితిరులు పాల్గొన్నారు.

పిఎం నేషనల్ అప్రెంటిషిప్ మేళ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు 11వ తేది ఉదయం 10:00 గంటలకు ప్రభుత్వ బాలుర ఐటిఐ అనంతపురంలో పిఎం నేషనల్ అప్రెంటిషిప్ మేళ నిర్వహించబడునని ప్రిన్సిపాల్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ మేళక

04ATP08_04ATP08.qxd 08-09-2024 PM 11:29 Page 1

అవార్డు గ్రహీత శివమ్మకు ఘన సన్మానం

- చేనేత రంగంలోనే కాదు.. తోలు బొమ్మల కళలో అగ్రగామే పరిటాల శ్రీరామ్

శివమ్మను అభినందిస్తున్న దృశ్యం

శివమ్మను సన్మానిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మల కుంట గ్రామానికి చెందిన తోలు బొమ్మలకళాకారిణి దళవాయి శివమ్మకు కేంద్ర ప్రభుత్వం శిల్పగురు అవార్డు రావడంపై పరిటాల శ్రీరామ్, జనసేన నేత చిలకం మధుసూధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నిమ్మలకుంట గ్రామానికి వెళ్లి శివ మ్మకు అభినందించారు. ఆమెను ఘనంగా సత్కరించారు. చేనేత రంగంలోనే కాదు.. తోలు బొమ్మ ల కళలో కూడా ధర్మవరంకి సాటి మారేది లేదని ధర్మ వరం ని యో జకవర్గ టిడిపి ఇన్ చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూధన్‌రెడ్డి మాట్లా డుతూ.. దక్షిణ భారతదేశంలో హస్తకళల విభాగంలో తోలుబొమ్మపై పెయింటింగ్ వేస్తున్న దళవాయి శివమ్మ మాత్రమే అవార్డుకు ఎంపిక కావడం ఆమె ప్రతిభకు తార్కాణం అని కొనియాడారు.

తోలుపై శివమ్మకు వేసిన శ్రీకృష్ణ చరిత పెయింటింగ్, విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మ ఎంతో అద్భు తంగా ఉందన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా హస్తకళతో జాతీయ స్థాయిలో అందర్నీ ఆశ్చరార్యనికి గురి చేశారన్నారు. వాస్తవంగా చేనేత రంగంతోపాటు తోలుబొమ్మల తయారీ, పెయింటింగ్ ఎంతో కష్టం, ఓపికతో కూడుకున్న పని అన్నారు. ఇందులో ఆదాయం తక్కు వగా ఉన్నా.. వారు అనారిగా వస్తున్న వృత్తిని మాత్రం మానలేద న్నా రు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మరింత చేయూతనందించే ప్రయత్నం చేస్తామన్నారు. హస్తకళను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. తోలుపై అద్భుతంగా రూపొందించిన వీరి కలను కేంద్ర జౌళి శాఖ నిర్వహించే శిల్ప గురు జాతీయ చేతి వృత్తుల అవార్డు 2023లో పోటీలకు పంపగా అందులో శివమ్మకు ఈ అవార్డు దక్కడం తోలుబొమ్మల కళాకారులకు అదే విధంగా రాయలసీమ కళాకారులకు దక్కిన గౌరవం అని తెలిపారు. అలాగే ఇలాంటి కలలు అందరించి పోకుండా కాపాడుకునేందుకు ఆమె చేస్తున్న సేవలు అభినందనీయమని శివమ్మను స్ఫూర్తితో యువత ప్రాచీన కలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రిజర్వేషన్ వర్గీకరణ ఆర్డినెన్స్ త్వరితగతిన జారీ చేయాలి

- తొలితరం దండోరా నేతల సన్మాన సభలో పసలూరి ఓబిలేసు డిమాండ్

- నేడు విరూపాక్షమ్మకు ఘన నివాళులు

మాట్లాడుతున్న పసలూరు ఓబులేసు

తొలిదరం దండోరా నేతలను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీమ్ కోర్టులో అనుకూల తీర్పు వచ్చిన నేపథ్యంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయాలని మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబులేసు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో తొలితరం దండోర నేతలకు ఎంహెచ్ పిఎస్ జిల్లా అధ్య క్షులు మదిగుబ్బ ఓబుళప్ప అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పసూలరి ఓబులేసు మాట్లాడుతూ.. మాదిగ ఉద్యమం ఒక మహో న్నతమైన శక్తిగా రూపాంతరం చెందిందన్నారు. మాదిగ ఉద్యమ ం లో చీలికి వచ్చినప్పటికీ సామాజిక రుగ్మతలపైన, దళిత సమస్యలపై ఒక అజ ండా పని చేయడం అభినందనీయమన్నారు. దప్పు కళాకారులు, చర్మ కారుల ఫించన్ సాధనలో మాదిగ సంఘాలు ఐక్యంగా పని చేశాయన్నారు. అదే స్ఫూర్తితో రిజర్వేషన్ వర్గీకరణ కోసం సంఘటిత పోరాటాలు నిర్వహి ద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. దీని కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు.

విరూపాక్షమ్మకు ఘన నివాళులు :: కొలతరం దండోర నేత విరూపాక్షమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా సభలో చిత్రపటానికి ఘనంగా నివాళిలు అర్పిం చారు. జిల్లాలో దండోర నిర్మా ణంలో విరూపాక్షమ్మ చేవలు అన న్యమని కొనియాడారు. జాతికోసం నిస్వా ర్థంగా కృషి చేశారన్నారు. తొలి తరం నేతలు బిసి రామన్న, కుంటిమద్ది ఓబిలే ను, తాడిపత్రి శివయ్య, బెంజి మన్, ఎంసి సుంకన్న, స్వామిదాస్, వై.ఓబు లేను, చాబాల సర్పంచు మల్లెల జగదీష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ సాకే శంకర్ నిస్సార్ దివంగత నేత కెఎస్ బాబు కుమార్ సువర్ణ రాజు, విరూపాక్షమ్మ కుమార్తె వసుంధర, భువనేశ్వరిలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంహెచ్ పిఎస్ నాయకులు పారా వరప్రసాద్, సిబి జగదీష్, దొడ్డి ఈశ్వరయ్య, ఆది నారాయణ, జిసి వెంకటేష్‌ను బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి, శంకర్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప మండల మీటింగ్‌లో ప్రసంగిస్తున్న వైసీపీ నేత విశ్వేశ్వర్‌రెడ్డి

- అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం - ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో లేకున్నా వైసీపీ అధినతే మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృ త్వంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడతామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం బెలు గుప్ప మండల కేంద్రంలో వైసీపీ నాయకులతో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ఒత్తిడి తీసుకొస్తామని, పార్టీ కార్య కర్తలు కూడా క్రమశిక్షణతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు మచ్చన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వై.విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలో పార్టీ లేకున్నా పార్టీ క్రమశిక్షణ నైతిక విలువలు అమలు చేసే దిశలో ముందుకు వెళ్దామని చెప్పారు. వైసీపీ పార్టీ కార్యక ర్తలు, నాయకులు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి తగిన రీతిలో స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు సిపి వీరన్న, బెలుగుప్ప మండల జడ్పిటిసి త్రిలోక్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ తగ్గుపర్తి గోపాల్ మండల ఎంపిటిసిలు సర్పంచులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జేఎల్ మురళీ డాక్టరేట్ అందుకునేందుకు అన్ని అర్హతలు ఉన్నాయి

- జెఎల్ మురళీ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - జేఎల్ అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేను

- నాకు డాక్టరేట్ రావడం మరింత బాధ్యత పెంచింది.. జేఎల్ మురళీ - నాలో ఉన్న కోపాన్ని, ఇష్యూస్‌ను పక్కనపెట్టి ప్రజా సేవలో ఉంటా..

మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

మాట్లాడుతున్న జేఎల్ మురళీ

మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు జేఎల్ మురళ్కి డాక్టరేట్ అందు కునేఉదకు ఆయనకు అన్ని అర్హ తలు ఉన్నాయని, అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని హోసూరుకు చెందిన ఏషియన్ నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు మురళీకి గౌరవ డాక్టరేట్ ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని ఎస్ఆర్ గ్రాండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, బిజేపి నేత లలిత్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు సుబ్రహ్మ ణ్యం, జనసేన రాష్ట్ర కార్యదర్శి భవాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎల్ మురళీ రాజకీయంగా ఎదిగిన తీరు, టౌన్ బ్యాం క్‌కు అందించిన సేవల గురించి కొనియాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపా టి ప్రసాద్ మాట్లాడుతూ.. జేఎల్ మ ురళీ రాజకీయాల్లో చాలా హుందాగా ఉండే నాయకుడన్నారు. జేఎల్ మురళీ ఒక యూత్ లీడర్ దగ్గర నుంచి రాజకీయాల్లోకి వచ్చి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నారన్నారు. 70 కోట్లు ఉన్న టౌన్ బ్యాంక్ టర్నోవర్ 780 కోట్లకు చేర్చారని, అలాగే 3 వేల మంది ఉన్న సభ్యత్వాన్ని, 7 వేలకు పైగా తీసుకెళ్లారన్నారు. జేఎఎల్ మురళీ మాట్లాడుతూ.. తన రాజకీయ జీవి తంలో ఎంతో అంశాలు చూశానన్నారు. ఈ డాక్టరేట్ తనపైన ఉన్న బాధ్య తను మరింత పెంచిందన్నారు. ఇక నుంచి తనలో ఉన్న కోపాన్ని, ఇతర వాటిని పక్కన పెట్టి ప్రజా సేవలో ఉంటానన్ని స్పష్టం చేశారు. ఈ సన్మాన కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టీడీపీ సీనియర్ నాయకులు సుధాకర్‌నాయుడు, గంగా రామ , బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి భవానీ రవికుమార్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిఎన్‌టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, మాజీ గాండ్ల కార్పోరేషన్ చైర్మన్ విశాలోఇ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, తెలుగు మమిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్, మాజీ జడ్పి చైర్మన్ చమన్‌సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, మాజీ కా ర్పోరేటర్లు రాజారావు, రంగాచారి, మాజీ నగర అధ్య క్షుడు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకుమార్, ఎన్ బికె ఫ్యాన్స్ నగర అధ్యక్షుడు శ్రీధర్, క్లస్టర్ ఇన్ చార్జ్ వన్నూరప్ప, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకట నారా యణ, బిసి నాయకులు వడ్డే వెంకటేష్, జోగి రాజేంద్ర, జస్వంత్ వ్యాస్, తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ హరి, భక్త వత్సలం నాయుడు, గంగవరం అంజి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత శాతం మరింత పెంచాలి జిల్లా కలెక్టర్

మాట్లడుతున్న జిల్లా కలెక్టర్

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

జిల్లాలో అక్షరాస్యత శాతం మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు.ఆదివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వెంకటాపురం గ్రామంలోని ఆర్డీటీ పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఖచ్చితంగా అందరూ చదవడం రాయడం నేర్చుకోవాలని ఈ విషయం జిల్లా అందరికీ తెలియజేయాలన్నారు.బాగా చదువుకున్న మహిళలను ఇతర మహిళలతో ఇంటరాక్ట్ చేయించాలని అక్షరాస్యత శాతం పెంచేందుకు కృషిచేయాలన్నారు.కుటుంబంలో ఉన్న మహిళల్లో చదువుపై అవగాహన ఉంటే వారికి వారే సొంత నిర్ణయాలు తీసుకోవచ్చు న్నారు. ఆడపిల్లలకు తొందరగా పెళ్లిళ్లు చేస్తున్నారని జిల్లాలో ఆడపిల్లల చదువు కూడ ఎంతో ముఖ్యమని తక్కువ వయసులో పెళ్లిళునచేయరాదని అందరిలో మార్పు రావాల న్నారు. చదువురాని వారికి వివిధ నైపు ణ్యశిక్షణలు విద్య ఐ ఎ ్ డిఎస్ కార్య క్రమాలు పొదువు సంఘాల్లో మంచి విష్ యాలు తెలియ జేస్తూ వారిని ఆర్థి కంగా సామాజికంగా పైకి తీసుకొచ్చే కార్యక్రమాలు చేప ట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ ఓబులమ్మ, ఐసి డిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, వయో జన విద్యా శాఖ డిడి కె.ఆంజనే యు లు,ఎంపిడిఓ తేజో త్స్న,ఎంపీపీ సునీ త,గ్రామ సర్పంచు వసంతకుమార్,స్వయంసహాయక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

ఈ వాహనాలకో చిక్కుంది..వీటికో లెక్కుంది..!

ఒక్కో వాహనం వెనుక ఒక్కో క్రైమ్ కథా చిత్రమ్ - ఒక్క అడుగు కూడా ముందుకు పడని దర్యాప్తు

ఐటీడీపీ- పెద్దవడుగూరు పోలీసుల అదుపులో ఉన్న ఖ'నిజం' లారీ

యాడికి పోలీసు స్టేషన్‌లో వాహనాల మధ్యనున్న పట్టుబడిన 'ప్రత్యేక వాహనం'

తాడిపత్రి, సెప్టెంబరు 8, ప్రభాతవార్తః అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొ న్న వాహనాల వెనుక ఓ క్రైమ్ కథా చిత్ర మ్ ఉంటుందని అందరికీ తెలిసిందే. నేరాల్లో పాల్గొన్నాయనే ఉద్దేశంతో ఈ రెండు వాహనాలను పెద్ద వడుగూరు, యాడికి పోలీసులు తమ స్వాధీనంలో ఉంచుకున్నారు. వీటిపై ఎలాంటి కేసు నమోదు చేయక పోయినా శిక్ష అనుభవిస్తున్నాయి. అయి తే ఈ రెండు వాహనాల విడుదలకు ఓ చిక్కుంది. నేరంలో పాల్గొన్నట్లు ప్రాథ మికం గా నిర్ధారణ అయినప్పటికీ కేసు నమోదు చేయడంలో సందిగ్ధం నెలకొనడం, వీటి విడుదలపై రోజూ చర్చసాగుతుండటం పెద్ద చర్చనీయాంశం అయ్యింది.

ఃలారీ కథ ఇది..! పెద్దవడుగూరు మండలం కొండుపల్లి గనుల్లోని ఖనిజాన్ని నకిలీ అనుమతులతో ఎ. తిమ్మాపురానికి చెందిన ఈ లారీ గుండా నాగరాజు అనే డోలమైట్ వ్యాపారి తరలిస్తున్నాడని కొందరు గనుల యజమానులు సదరు లారీని జిందాల్‌కు వెళుతుండగా స్వాధీనం చేసుకొని గుత్తి స్టేషన్‌లో అప్పగించారు. తమ మైనింగ్ పేరుతో తమకు తెలియకుండా అనుమతి పత్రాలు సృష్టించి డోలమైట్ ఖనిజాన్ని తాడిపత్రి సమీపంలోని ఓ స్టీల్‌ఫ్యాక్టరీకి, ఇతర ప్రాంతాలకు చాలా కాలంగా నాగరాజు తరలిస్తున్నాడనేది సదరు గనుల యజమానుల అభియోగం. దీంతో ఈ వాహనాన్ని గుత్తి నుంచి తాడిపత్రిలోని గనుల శాఖ అధికారుల చెంతకు చేర్చారు. అయితే ఈ లారీ వెంట తీసుకొని పోతున్న అనుమతి పత్రాలు 'అమిగోస్' అనే ప్రయివేటు సంస్థ జారీ చేసినట్లుండటంతో తాడిపత్రి గనుల శాఖ అధికారులు ఆ అనుమతి పత్రాలు అసలువా..నకిలీవా అని నిర్ధారిం చలేక పోతున్నారు. ఫలితంగా తరలిస్తున్న ఖనిజంతో పాటు గనులు కూడా పెద్దవడుగూరు మండల పరిధిలోకి వస్తాయనే కారణంతో ఆ లారీని తాడిపత్రి నుంచి తిరిగి పెద్దవ డుగూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం అమిగోస్ అనే సంస్థ తన కార్యకలాపాలు నిలిపివేయడం, ఈ సంస్థకు చెం దిన వ్యక్తులెవరూ అందుబాటులో లేకపోవడంతో నిజనిర్ధారణలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. అభియోగం ఎదుర్కొంటున్న వ్యాపారి అందు బాటులో లేకపోవడం, నిజ నిర్ధారణ జరగకపోవడంతో ఎలాంటి కేసు నమో దు కాకపోయినా ఈ లారీ పోలీసుల రక్షణలోనే ఉండాల్సి వస్తోంది. తన తప్పేమి లేకపోయినా ఇన్ని రోజులు ఎందుకు తన లారీని స్టేషన్‌లో ఉంచా రోనని లారీ యజమాని రంగ స్వామి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఖనిజం ఎత్తిన నాగరాజేమో తనకు అమిగోస్ సంస్థ రాయల్టీలు ఇచ్చిందని చెబుతున్నాడని, నిర్ధారిం చాల్సిన గనుల శాఖ అధికారులు కూడా ఆ సంస్థ మీద నెపం నెడుతు న్నారని, పోలీసులు కేసు నమోదు చేయకపోయినా లారీని విడుదల చేయడం లేదని సదరు లారీ యజమాని వాపోతున్నాడు. 13 రోజుల పాటు తన లారీ ఆగిపోవడంతో చేసేది లేక వీరందరిపై కోర్టును ఆశ్రయించాలని ఆలోచి స్తున్న ట్లు తెలిపాడు. ఈ విషయంపై డీడీ నాగయ్య మాట్లాడుతూ ఆ రాయ ల్టీల విషయం తేలాలంటే అమి గోస్ సంస్థ ముందుకు రావాల్సిందేనని తెలుపగా, పెద్దవడుగూరు ఎస్సై రెడ్డ ప్పరెడ్డి మాట్లాడుతూ మైనింగ్ అధికా రులు వాస్తవాన్ని ధృవీకరించే వరకు కేసు నమోదు చేయలేమని, ప్రస్తుతం మా రక్షణలో మాత్రమే ఉందని తెలపడం విశేషం.

ఃద్విచక్రవాహనం వెనుక వెత ఇది..! యాడికి మండలం పరిధిలోని లక్షుంపల్లి వద్ద పెద్ద ఎత్తున పేకాట సాగుతోందని తెలిసి గత సీఐ నాగా ర్జునరెడ్డి తన సిబ్బందితో గత నెల 20న దాడులు నిర్వహించారు. ఎలాగూ ముందస్తు సమాచారం ఉండటంతో జూదరులందరూ పలాయనం చిత్తగిం చగా ఈ దిచక్రవాహనం మాత్రమే పోలీసులకు ఆనవాలుగా చిక్కింది. వెనువె ంటనే సదరు సీఐ వీఆర్‌కు వెళ్లడం, ఆయన కింది స్థాయి పోలీసు సిబ్బంది ఒకరు జూదరులను తప్పించే ప్రయత్నంలో సదరు వాహనం ఆ గ్రామానికి చెందిన ఓ రైతుదని విలేకరులతో పేర్కొనడం, క్షేత్రస్థాయి విచారణలో సదరు వాహనం లక్షుంపల్లి గ్రామస్థులదే కాదని, యాడికికి చెందిన ఓ జూదరిదనే వాదనలు వినిపిస్తున్నాయి. 20 రోజులు పూర్తయినా ఈ ద్విచక్ర వాహన ంపైనా, అక్కడ అప్పట్లో జరిగిన ఆర్గనైజ్‌డ్ గ్యాంబ్లింగ్ పైనా ఎటువంటి విచారణ సాగకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఈ వాహనం ఎవరిదనే విషయంపై విచారిస్తే సదరు వాహన యజమాని నుంచి మండ లంలోనే పెద్ద ఎత్తున లక్షుంపల్లి ప్రాంతంలో జరిగిన పేకాట చరిత్ర తెలుస్తు ందనే వాదనలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ వాహ నాన్ని విడిపించుకొని పోవాలని కొందరు నాయకులు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై సీఐ ఈరన్నను వివరణ కోరగా దీనిపై ఇంకా విచారిస్తున్నామని, ఆ వాహనాన్ని వదిలే ప్రసక్తే లేదని పేర్కొనడం విశేషం.

గణేష్ మహారాజ్‌కీ జై..!!

-వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు - ఆనందోత్సవాల మధ్య వినాయక చవితి పర్వదినం -ఆకట్టుకొంటున్న చాక్లెట్లు, బొరుగులు, బెల్లం వినాయకులు -నేడు, 5వ రోజు బుధవారం కొనసాగనున్న నిమజ్జనోత్సవం

ఉరవకొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంతోపాటు, మండలంలోని గ్రామ గ్రామాల్లో వివిధ ఆకృత్యుల్లో బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. శనివారం ఉదయం పండుగరోజు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, వివిధ వాహనాలల్లో డప్పువాయిద్యాలు, మేళతాళాల మధ్య బాణాసంచా పేలుస్తూ, 'జైబోలో గణేష్ మహారాజ్‌కి' అంటూ రంగులు చల్లుకొంటూ వైభవంగా ఊరేగింపు నిర్వహించి విగ్రహాలను శోభాయమానంగా తీర్చిదిద్ది ఏర్పాటు చేసిన మండపాలకు తీసుకెళ్లి కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. పట్టణంలో దాదాపు 150 నుండి 200 ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలుస్తుండగా ప్రతి గ్రామంలోనూ ఐదు నుండి పది వరకు విగ్రహాలు కొలువుదీరినట్లు తెలుస్తోంది. కాగా వివిధ రూపాల్లో ఆకర్షణీయంగా తయారు చేసిన వినాయక విగ్రహాలు అందరిని ఆకట్టుకొంటున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో పర్యావరణ హితంకోరి వేలాది చాక్లెట్లతో తయారు చేసిన వినాయకుడు, 7వ వార్డు చంగలగేరిలో 111 కేజీల బెల్లం, 150 సేర్ల బొరుగులుతో స్థానికులు జయకృష్ణ, భరత్‌కుమార్, కమలమ్మ తయారు చేసిన విగ్రహం, అదే వార్డులో బాలాజీ సినిమా హాల్ ముందు ముత్యాలమ్మ గుడివద్ద ఏర్పాటు చేసిన దశభుజ వినాయకుడు, అయ్యప్పస్వామి ఆలయంవద్ద ఏర్పాటు చేసిన శేష తల్పంపై పవళిస్తున్న వినాయకుడు, ఇందిరానగర్ బీసీ హాస్టల్‌వద్ద, మూగబసవన్నకట్ట, సీఎస్ఐ చర్చి కూడళి, పాత బళ్లారి రోడ్డు 10వ వార్డులో ఏర్పాటు చేసిన వివిధ ఆకృతుల్లోని వినాయకులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాగా 3వ రోజు సోమవారం, 5వ రోజు బుధవారాల్లో దాదాపు అన్ని విగ్రహాలను నిమజ్జనానికి తరలించనున్నట్లు సమాచారం.

ధర్మవరాన్ని హంద్రీనీవా నీటితో సస్యశ్యామలం చేస్తాం

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హామీ - దాదులూరు వద్ద చెక్ డ్యాంను పరిశీలించిన శ్రీరామ్, మధుసూధన్‌రెడ్డి - రేగాటిపల్లి, పోతుకుంట, గొట్లూరు, అప్రాచెరువులకు నీరు ఇస్తాం..

చెక్ డ్యాంను పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్, మధుసూధన్‌రెడ్డిల దృశ్యాలు

ధర్మవరం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ధర్మవరం నియోజక వర్గం లోని చెరువులకు హంద్రీ నీవా నీరు తీసుకొచ్చి సస్యశ్యా మలం చేస్తామని ధర్మ వర ం నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నా రు. జనసేన నేత మధు సూ ధన్‌రెడ్డితోపాటు ఆయన దాదులూరు వద్ద ఉన్న చెక్ డ్యాంను పరిశీలిం చారు. ఈ ఏడాది హంద్రీనీవా ద్వారా నీరు సంవృద్ధిగా వస్తున్న నేపథ్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు నీరందించే విషయంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే శ్రీరామ్, మధుసూధన్‌రెడ్డితో కలసి దాదు లూరు వద్ద ఉన్న చెక్ డ్యాంను పరిశీలిం చారు. కుంటిమద్ది చెరువుకు ఇప్పట కే హంద్రీనీవా నీరు అందే అవకాశం ఉన్న నేపథ్యంలో అక్కడి నుంచి గంతిమర్రికి నీరు వస్తాయని శ్రీరామ్ అన్నారు. గంతిమర్రి చెరువు నుంచి దాదులూరు చెక్‌డా ్యంకు నీరు వస్తాయ న్నారు. అక్కడి నుంచి రేగాటిపల్లి, పోతులకుంట, గొట్లూరు అప్రాచెరువులకు నీరు చేరుతుందున్నారు. హం ద్రీనీవా నీరు సరఫరాకు నియోజకవర్గంలో ఎక్కడా అడ్డంకులు లేకుండా చూస్తామన్నారు. గత ఐదేళ్లలో నీరు వచ్చినా, దానిని వినియోగిం చుకోవడం లో విషలమ య్యారన్నారు. ఈ సారి అలాంటి పరిస్థితి లేకుండా హంద్రీనీవా ద్వారా వీలైనంత ఎక్కువ నీరు ధర్మవరం నియోజకవర్గానికి తీసుకుం టామ ని, ఈ ప్రాంత రైతులకు నీరందించడమే తమ లక్ష్యమని శ్రీరామ్ అన్నారు.

బళ్లారిలో ఆకట్టుకున్న అయోధ్యరాముడి రూపంలో ఉన్న గణేశుడు

గణేశుడి విగ్రహం మొక్కుతున్న మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

బళ్లారి, సెప్టెంబర్08, ప్రభాతవార్త; వినాయక చవితి పర్వదినాన్ని నగరంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకోవడం కనిపించింది. నగరంలోని అనేక ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. అనంతపురం రోడ్డులోని శ్రీ సర్వసిద్ధి వినాయక మిత్రమండలి వారు ఏర్పాటు చేసిన అయోధ్యలోని శ్రీ రాముడి మందిరం ప్రతి రూపాన్ని నిర్మించి, అందులో రామ్‌లల్లాగా వెలిసిన బాలరాముడి రూపంలో గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. శనివారం ఒక్కరోజే వేలాది మంది ప్రజలు గణేశుడిని సందర్శించి దర్శనం చేసుకున్నారు. ఆదివారంనాడు కూడా సుమారు 15 వేల మందికి పైగా గణేశుడిని దర్శించుకుని తరించారు. బాలరాముడి అవతారంలో గణేశుడు విల్లు చేతబట